జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం, మే 04, 2024 | పేజీలు : 9




# బిజెపికి బిగ్ షాక్?

**సొంతగూటికి బొమ్మ శ్రీరామ్**
**చక్రం తిప్పుతున్న మంత్రి పొన్నం .... నేడో రేపో చేరిక**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో,మే 3,(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కరీంనగర్ భారతీయ జనతా పార్టీకి బిగ్ షాక్ తగలనన్నట్లు సమాచారం. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా హుస్నాబాద్ నియోజక వర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న బొమ్మ శ్రీరామ చక్రవర్తి సొంతగూటికి పోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నది. సిరిసిల్ల లో జరిగే కాంగ్రెస్ జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ బొమ్మ శ్రీరాం మాత్రం పార్టీలో చేరలేదు. నేడో, రేపో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పొన్నం సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ మిగతా 2లో..







- నల్లమల అడవుల నుండి తొక్కుకుంటూ వచ్చిన
- రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర
- ట్విట్టర్ టిల్లు ఎందుకు ప్రశ్నించడం లేదు
- పాలమూరు, రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలే
- బీఆర్ఎస్ అంటే బిల్లా రంగా సమితి
- రాష్ట్రంలో బీఆర్ఎస్ ను బొంద పెట్టాం
- ఇపుడు బీజేపీని ఢీ కొట్టాలి
- సిరిసిల్లకు పట్టిన పీడ పోవాలి
- తెలంగాణకు బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# దిగు అంటే తొక్కుతం

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, మే 3, (ప్రజాజ్యోతి):**

అధికారం నుండి దిగు అంటే తొక్కుతం... నల్లమల అడవి నుంచి వచ్చామని అంత ఆశామాశిగా పోమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనజాతర రాష్ట్ర రేవంత్రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు స్థానిక సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. చేనేత కార్మికుల సమస్యలు, వేములవాడ ఆలయ అభివృద్ధిమిడ్మానేరు ముంపు సమస్యలు, పర్యాటకంపై అభివృద్ధి పనులకు నిధులు అడిగారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ అపర మేధావి అని, బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ అరగుండు మేధావి అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మన ప్రాంతానికి ద్రోహం చేశారన్నారు. 2014 లో దేశ ప్రధానిగా మోదీ తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా మిగతా 9లో..



# పక్కాగా ఎన్నికల ఏర్పాట్లు

- ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ పోలింగ్ స్టేషన్లకు కేటాయింపు
- కలెక్టర్ పమేలా సత్పతి
- ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ
- ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షణ

కరీంనగర్, మే 2, (ప్రజాజ్యోతి): పకడ్బందీగా ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సెకండ్ మిగతా 2లో..

# ఆశీర్వదించండి అండగా ఉంటాం



- అక్కా చెల్లలకు 500 కి గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం
- ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- గతంలో కరీంనగర్ లో 10 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించాం..
- బీజేపీ , బిఆర్ఎస్ లకు ఓటు వేసి వృదా చేసుకోవద్దు.
- మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత జిల్లా మంత్రిగా నాది
- కరీంనగర్ ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: బండి సంజయ్ హిందువులు అంటున్నాడు..శివాలయం , హనుమాన్ టెంపుల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ కి ఏమైనా ఇచ్చాడా కాంగ్రెస్ పార్టీ మాత్రమే మీ అందరికీ న్యాయం చేస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కరీంనగర్ పట్టణం లోని రాజీవ్ చౌక్ ,టవర్ సర్కిల్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ ఎంపీ మిగతా 2లో..



# ఆదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి, ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 03: లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మిగతా 2లో..

## బిజెపికి బిగ్ షాక్?

మొదటిపేజీ తరువాయి
శ్రీరామ్ చక్రవర్తి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని తానే వ్యవహరిస్తున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యర్థి పార్టీల ప్రధాన నాయకులపై ప్రత్యేక దృష్టి సారించారు ఇందులో భాగంగానే బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలుస్తోంది గత అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. గత నాలుగు రోజుల నుండి బిజెపి పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆయన కనబడడం లేదని బొమ్మ శ్రీరామ్ కు బండి సంజయ్ ఫోన్ చేసి అడిగినట్టు సమాచారం. అయితే తన అత్తమ్మకు సర్జరీ ఉందని నేను ఆసుపత్రిలో ఉన్నట్టు బండి సంజయ్ కి సమాధానం చెప్పినట్లు తెలుస్తుంది. బొమ్మ శ్రీరామ్ సొంతగూటికి వెళతారో లేదంటే బిజెపిలోనే ఉంటారో చేయాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే..

## మానకొండూర్ వైస్ ఎంపీపీ బిజెపిలో చేరిక



మానకొండూర్, మే 3 (ప్రజాజ్యోతి) కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మానకొండూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, ప్రధానకార్యదర్శి కంది రాజీరెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం మానకొండూర్ మండల వైస్ ఎంపీపీ గోపు మధుసూదన రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి చేరారు. జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ లోక్ సభ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు సింగిల్ విండో డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,గోపు లక్ష్మారెడ్డి, గౌడ సంఘం డైరెక్టర్ బాలగోని రమేష్, పెద్దపల్లి సురేష్, కంది సతీష్ రెడ్డి, గోపు సందీప్ రెడ్డి, గోపు సాయిరెడ్డి, గోపు ప్రశాంత్, కందుకూరి రమేష్, సేపెల్లి రమణ, లక్కపురం అజయ్, గోపు రాజేష్ రెడ్డి ,ఉయ్యాల రాజశేఖర్, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, బిజెపి పార్టీలో చేరారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ గతంలో కన్నా భారీ మెజార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్షణాచారి, మండల ఇన్చార్జి ఎడబోయిన రామకృష్ణారెడ్డి, పచ్చునూరు 69వ బూత్ అధ్యక్షులు కూరాకుల రాజు, దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల చంద్రయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ బాలగొని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం

### లడ్డు ప్రసాదంలో వినియోగించే బాదం, కాజు విక్రయాలు




వేములవాడ టౌన్, మే 3, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గత కొద్ది రోజులుగా చేతివాటం ప్రదర్శిస్తున్న విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ప్రసాదం తయారీ విభాగంలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గత కొద్ది రోజులుగా ప్రసాదం తయారీలో ఉపయోగించే కాజు, బాదాం ఇతర పదార్థాలు బయట వ్యక్తులకు విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు నిఘా పెట్టిన అధికారులు శుక్రవారం రోజున అట్టి ఉద్యోగిని గుర్తించినట్టు సమాచారం. ఈ విషయంపై ప్రసాదం తయారీ విభాగం ఏఈ ఓ ప్రతాప నవీన్ ను సంప్రదించగా అట్టి విషయం నిజమేనని, ప్రసాదం తయారీలో ఉపయోగించే వస్తువులు బయటి వ్యక్తులకు విక్రయిస్తున్న ఉద్యోగి సంతోష్ గా గుర్తించామని తెలిపారు. ఉన్నాతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకొంటామని వెల్లడించారు

# ఆశీర్వదించండి అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి..
అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ లతో కలిసి పార్టీ ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా పొన్నం మాట్లాడుతూ భార్య మంగళ సూత్రాలు అమ్ముకున్న నీకు ఈరోజు వందల కోట్లు ఎక్కడి నుండి వచ్చాయని బండి సంజయ్ ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రచారం ప్రారంభం కాగానే మండలాల్లో జరుగుతున్న ప్రచారం చూసి బండి సంజయ్ అసహానికి గురవుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటించక ముందు బండి సంజయ్ నాదే రాజ్యం అనుకున్నాడని పొన్నం అన్నారు. నువ్వు చేసిన ఆరోపణలు నిజం అయితే మహ లక్ష్మి టెంపుల్ దగ్గర కి పచ్చి బట్టలతో రా అంటూ సవాల్ విసిరారు.<నీలాగా శానిటేషన్ కాంట్రాక్టర్ల దగ్గర పైసలు తిన్న వెదవను కాదని ఈ జిల్లాకు సంబంధం లేని వ్యక్తితో మాట్లాడిస్తున్నావ్. రాజేందర్ రావు తండ్రి జగపతి రావు ఈ జిల్లా కి అభివృద్ధి చేయలేదా అని ప్రశ్నించారు. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి అని అనామకుడు అంటున్నావ్ రాజేందర్ రావు పీజీ చేశాడు. నీలాగా అన్నమాల యూనివర్శిటీ అని రాసుకో లేదని అన్నారు. నువ్వు పదవ తరగతి పాస్ అయినవో ఫెయిల్ అయినవో తెలియదు..నువ్వు ఇంగ్లీష్ మాట్లడగలవా..? నీకు హిందీ ,ఇంగ్లీష్ రాదు.. పార్లమెంట్ లో ఏం మాట్లాడతావు మన సమస్యలు దేశానికి తెలియాలంటే హిందీ ,ఇంగ్లీష్ రావాలి బోడగుండు అన్నాడు అంటున్నావ్.. నీ గుండు తో మాకేం సంబంధం అంటూ పొన్నం అన్నారు. నీ బీజేపీ ఏం చేసిందని గాడిద గుడ్డు అని ముఖ్యమంత్రి అన్నారని నువ్వు ఏం చేశావో అది చెప్పు ఏది పడితే అది అసహనం తో మాట్లాడకు తమ్ముడని పొన్నం అన్నారు.

**నాకన్నా చిన్నవాడివి**

నీకన్న ముందు ఎంపి అయ్య ..ఆల్ ఇండియా ఎన్ ఎస్ యుఐ ప్రెసిడెంట్ అయినా.. నీకన్న ముందు మార్క్ ఫెడ్ చైర్మన్ గా చేసా..ఏది పడితే అది మాట్లాడకు జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు..ఎట్లా పడితే అట్లా మాట్లాడితే జాగ్రత్త.. చూస్తూ ఊరుకోమని అన్నారు.రాష్ట్ర అధ్యక్షుడిగా ఆకస్మికంగా నిన్ను ఎందుకు తొలగించారని అవినీతి ఆరోపణలు కాదా అంటూ ప్రశ్నించారు. ఈ జిల్లాకు నువ్వు ఏం చేశావు..నీ అసహనమైన ఆరోపణలతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి విలువ తగ్గించుకోకు అని అన్నారు.ఈ జిల్లాల మంత్రిగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే బాధ్యత నాదని,10 ఏళ్లలో కేసీఆర్ చేయనిది నాలుగు నెలల్లో మేము చేసినం..మమల్ని ఆశీర్వదించండి... కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి రాజేందర్ రావుని గెలిపించండి అని కోరారు.

# పక్కాగా ఎన్నికల ఏర్పాట్లు



మొదటిపేజీ తరువాయి..
రాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్నికల సాధారణ పరిశీలకులు అధికారి అమిత్ కటారియా పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూర్, చొప్పదండి, సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాల్లోని పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ అలాట్ చేశామని పేర్కొన్నారు. మొత్తం 5496 బ్యాలెట్ యూనిట్స్, 2740 కంట్రోల్ యూనిట్స్, 3069 వీవీ ప్యాట్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అదనంగా ఈవీఎంలను అందుబాటులో ఉంచున్నామని పేర్కొన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ స్టేషన్లల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఒక మెడికల్ టీం ఏర్పాటుతోపాటు టెంట్లు, గ్రీన్ కార్పెట్లు, తాగునీరు ఇతర ఏర్పాట్లు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, ఆయా పార్టీల నాయకులు మడుపు మోహన్, కొమురయ్య, బండ రమణారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, పలువురు అధికారులు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో మాజీ జెడ్పీటిసి చేరిక

హుజూరాబాద్, ప్రజాజ్యోతి : హుజూరాబాద్ మాజీ జెడ్పిటిసి మొలుగూరి సరోజన ప్రభాకర్ దంపతులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మండలంలోని సింగాపూర్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సమక్షంలో చెల్పూర్ మాజీ సర్పంచ్ పోలంపెల్లి శ్రీనివాసడ్డి ఆధ్వర్యంలో మొలుగూరి సరోజన ప్రభాకర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వొడితల ప్రణవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్కుమార్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు అజ్జు. మాజీ ఎంపిటీసీ జయపాల్ రెడ్డి, దండ విక్రమెడ్డి, బండారి సదానందం, తదితరులున్నారు.

# ఆదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి



మొదటిపేజీ తరువాయి..
మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, భారత ఎన్నికల కమీషన్ 1000 బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అదనంగా కేటాయించిందని, జిల్లాలో రిజర్వులో ఉన్న 1200 బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 2200 బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎం యంత్రాలను కేటాయించడం జరుగు తుందని, మొదటి దశ పూర్తి చేసిన తర్వాత సదరు వివరాలను ఈ.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేసి సాయంత్రం రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపడతామని అన్నారు. అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ లో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 754 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్ లు, 13 వివి ప్యాట్లు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 770 బ్యాలెట్ యూనిట్లు, 60 కంట్రోల్ యూనిట్ లు, 20 వివి ప్యాట్లు, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు 676 బ్యాలెట్ యూనిట్లు, 46 కంట్రోల్ యూనిట్ లు, 13 వివి ప్యాట్ యంత్రాలను కేటాయించడం జరిగిందని అన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు అందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, ఎన్.ఐ.సి., కలెక్టరేట్ సిబ్బంది అజీమ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా గొట్టేముక్కల సురేష్ రెడ్డి ప్రచారం

సుల్తానాబాద్ మే 3( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం కనుకుల–రామునిపల్లి గ్రామంలో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు మద్దతుగా ఐకేపీ సెంటర్లో ప్రచారంలో పాల్గొని కేంద్రంలో నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న రైతు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రైతులకు హమాలి కార్మికులకు వివరించి మరోసారి నరేంద్రుడిని ప్రధానిగా చేయడానికి ప్రతిఒక్కరు తమ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి గోమాస శ్రీనివాస్ అత్యదిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజన్న పటేల్, నాయకులు ఇగరం రామస్వామి, నర్సింగోజు రమేష్, కొమ్మిడీ కుమార్ రెడ్డి,ఆకుల లక్ష్మణ్,మెంగాని కుమార్, కొమ్మిడి రాంరెడ్డి, శేఖర్ మాస్టర్,అప్పని సురేష్,సుబ్బాని సురేష్, వడ్లకొండ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



మెట్ పల్లి ప్రతినిధి మే 03 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మెట్ పల్లి పట్టణంలోని ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జాకీర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హఫీజ్ నదీమ్, చాంద్, మాజీద్, జుబేర్, హమీద్, అప్సర్, ఖయ్యూం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 1,50,000 నగదును పట్టుకున్న ఎస్ ఐ చిరంజీవి



మెట్ పల్లి ప్రతినిధి మే 03 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం పాత బస్టాండ్ ప్రాంతంలో మెట్ పల్లి ఎస్ ఐ చిరంజీవి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి దగ్గర ఎలాంటి ఆధారాలు లేని నగదు 1,50,000 లు సీజ్ చేసి ఎలక్షన్ సెల్ వాళ్ళకి అప్పగించడం జరిగిందని ఎస్ ఐ చిరంజీవి తెలిపారు.

## ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

సుల్తానాబాద్ మే 3( ప్రజా జ్యోతి)ఎమ్మెల్సీ భాను ప్రసాద రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ తన నివాసంలో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించి పూలగుచ్చని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎర్రవెల్లి వేణుగోపాలరావు దేవర్నేని సాగర్ రావు ఎర్రవెల్లి రామారావు మూల హరీష్ పాల్గొన్నారు.

# తమ్ముడూ బీజేపీ నీకేం తక్కువ చేసింది?

**కష్టకాలంలో ఆదుకుని టిక్కెట్ ఇచ్చింది**
**సంజయన్న ఎన్నో ఇబ్బందులను అధిగమించి టిక్కెట్ ఇప్పించిన విషయం మర్చిపోయావా?**
**సంజయన్నను ఓడించడానికి పొన్నం చేస్తున్న కుట్రలో పావు కావొద్దు**
**పొన్నంవల్ల నాన్న పడ్డ క్షోభను మర్చిపోయినవా?**
**కరీంనగర్ నుండి హుస్నాబాద్ పారిపోయి ప్రవీణ్ రెడ్డికి అన్యాయం చేసిన ప్రభాకర్**
**బీజేపీతోనే నీకు రాజకీయ భవిష్యత్తు**
**బొమ్మ శ్రీరాంకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ హితవు**





ప్రజాజ్యోతి,కరీంనగర్,బ్యూరో: ''తమ్ముడు శ్రీరాం...బీజేపీ నీకేం తక్కువ చేసింది. కష్టకాలంలో అక్కున చేర్చుకుంది. బండి సంజయన్న నీ కోసం ఎన్నో ఇబ్బందులను అధిగమించి నీకు టిక్కెట్ ఇస్తే కాంగ్రెస్లో కి వెళ్లాలనుకోవడం న్యాయమా? బండి సంజయన్న బంపర్ మెజారిటీతో గెలుస్తారని సర్వేలు తేల్చడంతో ఆయనను ఓడించడానికి పొన్నం ప్రభాకర్ నిన్ను పావుగా వాడుకోవాలని చూస్తున్నడు. పొన్నం మహా మోసగాడు. నాన్న బొమ్మ వెంకన్న హుస్నాబాద్ లో ఎర్రజెండాను ఓడించి కాంగ్రెస్ ను బలోపేతం చేస్తే... కుట్ర చేసి అక్కడి నుండి ఎములాడ పంపించి ఓడించిన మోసగాడు పొన్నం ప్రభాకర్. దయచేసి ఆయన ట్రాప్ లో పడొద్దు.''అని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ తన తమ్ముడు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తికి హితవు పలికారు. శుక్రవారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో సీనియర్ నేత ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ''దేశమంతా ప్రధాని మోదీ గాలి వీస్తోంది. అబ్ కి బార్ 400 పార్ .. ఫీర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అని అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. కాంగ్రెస్ నేతలు సైతం మోడీ నాయకత్వం కోరుకుంటున్నారు. బండి సంజయ్ కి భారీ మెజార్టీ వస్తుందని అన్ని సర్వే రిపోర్టులు చెబుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బండి సంజయ్ ను ఓడించడానికి రకరకాల కుట్రలు చేస్తున్నారు. బీజేపీ నేతలపైనా ఒత్తిడి తెస్తున్నారు.''అని మండిపడ్డారు. అందులో భాగంగానే హుస్నాబాద్ బీజేపీ నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి కాంగ్రెస్ పార్టీ గాలం వేస్తోందన్నారు. కష్ట కాలంలో బొమ్మా శ్రీరామ్ ను బీజేపీ పార్టీ అక్కున చేర్చుకొని అసెంబ్లీ సీటు ఇచ్చిందన్నారు. బొమ్మ శ్రీరామ్ కష్టాన్ని గుర్తించి అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ ఎన్నో ఇబ్బందులు, ఆంటకాలు వచ్చినా అధిగమించి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించారని గుర్తు చేశారు. ''దురదృష్టవశాత్తు మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మా తండ్రిని ట్రాప్ చేసి మోసం చేసి క్షోభకు గురిచేసినట్లే తమ్ముడు బొమ్మ శ్రీ రామ్ ను కూడా ట్రాప్ చేస్తోంది. కరీంనగర్ లో డిపాజిట్లు దక్కవని తెలిసి వడ్డించిన విస్తరిలా ఉన్న హుస్నాబాద్ కు పారిపోయి గెలిచి అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని మోసం చేసిండు. ఇప్పుడు బండి సంజయన్నను దెబ్బతీయడానికి నిన్ను పావుగా వాడుకుంటున్నరు. నిన్ను బలిపశువును చేస్తున్నరు. తమ్ముడూ... నీకెంతో రాజకీయ భవిష్యత్తు ఉంది. బీజేపీలోనే నీకు భవిష్యత్తు ఉంది. విద్యావంతుడైన బొమ్మ శ్రీరామ్ కాంగ్రెస్ ట్రాప్ లో పడొద్దని విజ్ఞప్తి చేస్తున్నా అని తెలియజేశారు.

# భారతదేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న నాయకుడు నరేంద్ర మోడి

**బిజెపి రామగుండం ఇంచార్జ్**
**కందుల సంధ్యారాణి**





జ్యోతి నగర్ ,(ప్రజాజ్యోతి ),మే 3: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేల పెద్దపల్లి బిజేపి పార్టీ ఎంపి అబ్యర్థి గోమాస శ్రీనన్న గెలుపుకోసం కందుల సంధ్యారాణి ప్రచారాన్ని చేపట్టారు. ఉదయం ఎన్టీపీసీ వాకర్స్,మని సిపాలిటి కార్మికులని మరియు వర్తక వ్యాపారులనీ కలిసి ఓటుని అబ్యర్థించారు. నరేంద్ర మోడి నాయకత్వాన్ని బలపర్చి, పెద్దపల్లి పార్లమెంట్ బిజేపి పార్టీ అబ్యర్థిగా పొటీచేస్తున్న గోమాస శ్రీనన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం అంతర్గాం మండలం పొట్యాల గ్రామ ఉపాధి హామీ కూలీలతో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు భారతదేశాన్ని నరేంద్ర మోడీ కంటికి రెప్పలా కాపాడుతున్నారని అన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రతీ ఒక్కరికి ఉచితంగా వ్యాక్సిన్ అందించి ఆదుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వారికి అందుతున్న పథకాల గురించి వివరించారు. గ్రామాలల్లో ప్రజలకి ఉపాధి కల్పించాలనే ఉద్యేశ్యంతో ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు.ఆరు గ్యారంటీల అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి వచ్చేలా ప్రజలు ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు. పెద్దపల్లి బిజేపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోమాస శ్రీనివాస్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారిని కోరారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్,బానాల స్వామి బిజేపు నాయకులు బరుపటి నారాయణ, దర్మాజి సుదర్శన్,వేల్పుల్ శ్రీదర్, బోడకుంట మల్లేష్, కందుల సత్తయ్య, ఉదయ్,బొంతు రఘు,రాంబాబు, జూల్ల విజయ్,దబ్బేట కమలాకర్,గోషిక రమేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ ఇధునూరి చిరంజీవి, పైతరి రాజు,బూత్ అధ్యక్షులు తిరుపతి సత్యనారాయణ, కొండపల్కల నరేష్, ఈదునూరి శ్రీకాంత్,పల్లికొండ శ్రీనివాస్,చల్ల నవీన్,మరియు,మేకల మహేందర్,గొట్టె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ అంటే కాంగ్రెస్‌కు భయం

**మోడీ దేశానికి త్రీడి**
**బిఆర్ఎస్ కు ఓటు వేస్తే ప్రధానమంత్రి ఎవరిని చేస్తారు?**
**అవినీతి పరులకు కాంగ్రెస్ అడ్డా**
**మోడీతోనే దేశం అభివృద్ధి**
**బిజేపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్**

కథలాపూర్, మే 3(ప్రజాజ్యోతి): మోడీ అంటే కాంగ్రెస్‌కు భయం అని అందుకే ఎలాగైనా అధికారంలోకి రావాలని మోడీ, షా పేరిట ఫేక్ వీడియోలు ప్రసారం చేస్తున్నారని దానిని ప్రజలు నమ్మవద్దని బిజేపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రాజారాం తండా, పెగ్గెర్ల, తాండ్రియాల, గంభీర్పూర్ గ్రామాల్లో బండి సంజయ్ కు మద్దతుగా నాయకులతో కలిసి ఓట్లను అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ దేశాభివృద్ధికి త్రీడీ అని అన్నారు. దేశం, ధర్మం, అభివృద్ధి మోడీతోనే సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. మూడసారి దేశ ప్రధాని మోడీనేనని ఐదు వందల సంవత్సరాల దేశ ప్రజల కల భవ్య రామమందిరాన్ని నిర్మించి దేశ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేశంలో మళ్లీ మోడీ వస్తె కేడీ గాళ్ళకు బేడీలు పడుతాయని దొంగలందరూ ఒక్క కూటమిగా ఏర్పడ్డారని ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఎవరు ప్రధానమంత్రి అవుతారో తెలియని పరిస్థితి అని, అవినీతి రహిత పాలనకోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మోడీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు. ఇక బిఆర్ఎస్ కు ఓటు వేస్తే ఎవరిని ప్రధాన మంత్రిని చేస్తారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కాళీ అవుతోందని త్వరలో (కెఆర్ఎస్) కాలి రాష్ట్ర సమితిగా మారుతోందని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన అభివృద్ధికి బిఆర్ఎస్ చేసినట్లుగా పేరు పెట్టుకుంది అని అన్నారు. కార్యక్రమంలో మండల కో–ఆర్డినేటర్ భీమారపు సంపత్, జిల్లా నాయకులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వ రావు, ఎడ్మల వినోద్ రెడ్డి, బద్రి సత్యం, బండ అంజయ్య,గాంధారి శ్రీనివాస్, ధర్మపురి జలంధర్, మల్యాల మారుతి, వెంకటేష్, విష్ణు, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.





## వాహన తనిఖీ లో భారీ మొత్తంలో పట్టుబడ్డ నగదు

**5లక్షలు నగదు సీజ్ చేసిన అధికారులు**
**సరైన ఆధారాలు లేనిది 50వేలు మించి తీసుకెళ్లరాదు**
**ఏసీపీ శ్రీనివాస్ జి,**

జమ్మికుంట, మే3( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ శివారులో ఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్ద ఏసీపీ శ్రీనివాస్ జి, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్, స్టాటికల్ సర్వేలెన్సు టీం అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కమలపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మీసాల రవి ద్విచక్ర వాహనం లో 5లక్షల నగదు పట్టుబడిందని తెలిపారు.. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నగదు ఎవరైనా 50 వేలకు మించి ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తీసుకెళ్లాలంటే సరైన ఆధారాలు ఉండాలని లేని యెడల అట్టి నాగదిని సీ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎలక్షన్లో అనంతరం సరైన ఆధారాలు చూపించి అధికారుల నుండి నగదు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు..5లక్షల నగదు కి సంబంధించిన ఆధారాలు చూపించమని సదరు వ్యక్తి ని అడుగగా అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోదంతో ఆ నగదు మొత్తాన్ని సీజ్ చేసి ఉన్నత అధికారులు పంపిస్తున్నట్లు ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీగా సతీష్



గోదావరిఖని, మే 3 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీగా మీసాల సతీష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.కాగా తనను నియమించిన పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ సహకరించిన పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,ఇతర నాయకులు మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, మాదరబోయిన రవికుమార్, నాయిని ఓదెలు, తిప్పారావు శ్రీనివాస్, గట్ల రమేష్, ముస్తఫా, పాతపల్లి ఎల్లయ్య, నీలం రాజు బొల్లం మధు తో పాటు ఇదే నాయకులకు ఒక ప్రకటనలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేస్తూ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# సమ్మర్ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలి**
**ప్రతి రోజు పిల్లలు గంట సేపు ఆడుకోవాలి**
**అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి**
**అంగన్వాడీ కేంద్రంలో బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**పెద్దపల్లి రాఘవపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని సమ్మర్ క్యాంప్ ను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి), మే -03: సమ్మర్ క్యాంపును విద్యార్థులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని, ప్రతి రోజు క్యాంపుకు హాజరై కొత్త విషయాలను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ వివరాలు వాలంటీర్లను అడిగి తెలుసు కున్నారు. అనంతరం అక్కడ ఉన్న పిల్లలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి పిల్లల ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. మనం ఏర్పాటు చేసుకున్న ఆశయాన్ని పట్టుదలతో సాధించాలని కలెక్టర్ తెలిపారు విద్యార్థులు ప్రతిరోజు వారి ఆశయాన్ని డైరీలో రాసుకోవాలని , మన ఆశయ సాధన కోసం ముందుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకొంటూ ఇంటి దగ్గర గంటసేపు చదువు కోవాలని, ప్రతిరోజు చదువుతో పాటు ఒక గంట సమయం తప్పనిసరిగా మనకు నచ్చిన క్రీడలకు కేటాయించాలని సమ్మర్ క్యాంప్ పిల్లలకు కలెక్టర్ సూచించారు. చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారత దేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ -3 శాటిలైట్ ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా , వైద్యులుగా, ఐఏఎస్, ఐపిఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెలవుల అనంతరం పున: ప్రారంభించే ముందే అవసరమైన వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం సకాలంలో నిధులు విడుదల చేస్తామని, అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించి ప్రణాళిక ప్రకారం సకాలంలో పాఠశాలలోని బిల్డింగ్ పెయింటింగ్ పనులు, టాయిలెట్స్ పనులు, ఎలక్ట్రికల్ మైనర్ పనులు, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ గ్రామ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, పిల్లలు, పిల్ల తల్లుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు, వీరికి ప్రతిరోజు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. తక్కువ బరువున్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రం భవనానికి కూలింగ్ రేకులను, ఎలక్ట్రికల్ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని తెలిపారు. గ్రామంలోని మౌళిక వసతులైన త్రాగునీరు, పీ.హెచ్. సెంటర్ నందు డాక్టర్ పని వేళలను, పారిశుద్ధ పనులను వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం దృష్ట్యా గ్రామస్తులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి రోజు గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులతో అన్ని గ్రామాల మౌళక వసతుల వివరాలు అడిగి తెలుసుకుంటున్నామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమను గాని, గ్రామ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పాఠశాల అకాడమీ అధికారి డాక్టర్ పి.ఎమ్. షేక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,సమ్మర్ క్యాం వాలంటీర్లు సుచరిత, వైష్ణవి, రుచిత, సమ్మర్ క్యాంప్ టీమ్ అస్ర ,ఇతర సభ్యులు, అంగన్వాడీ టీచర్ సిహెచ్. శ్రీదేవి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎన్నికలకు ఎంపీ ఎన్నికలకు కుదరడం లేదు

**యువత బిజెపి పార్టీ వైపు చూపు**
**కాంగ్రెస్ పార్టీకి తగ్గుతున్న ఓట్లు**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి) మే 3 గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ప్రస్తుతానికి జరగబోయే ఎంపీ ఎన్నికలకు ఓటర్ల నాడిని బట్టి చూస్తే కుదరడం లేదు అనిపిస్తుంది ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని పట్టుదలతో పని చేసి కెసిఆర్ ను ఓడించేందుకు కంకణ బద్ధులైన టిఆర్ఎస్ పార్టీని గద్దె దించారు అప్పుడు జరిగిన ఎన్నికల్లో పనిచేసిన తీరు ఉత్సాహం రాబోయే ఎంపీ ఎన్నికల్లో ఆ తీరు ఉత్సాహం కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో కనబడడం లేదు ఎందుకు కారణం మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకట స్వామి మనుమడు గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇచ్చినప్పటినుండి ఆ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులే ఒకే కుటుంబం నుండి ఎమ్మెల్యేలు ఎంపీలు కావాలని సొంత పార్టీలోనే లుకలుకలు మొదలయ్యాయి ఇది కొంతవరకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కి ఓట్లు తగ్గే అవకాశం ఉన్నట్లు కనబడుతుంది గత కొంతకాలంగా మాదిగ కులస్తులు ఎక్కువ ఓటర్లు ఉన్నామని ఈసారి మాదిగ కులాస్తులకే ఎంపీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు పలుసార్లు ఆందోళనలు చేపట్టారు అయినప్పటికీ కాంగ్రెస్ అధిష్టాన వర్గం వారి మాటలను పెడచెవున పెట్టడంతో మాదిగ కులస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వంశీని ఓడకొట్టడమే ద్యేయంగా పనిచేస్తున్నారు బిజెపి పార్టీ నుండి నేతకాని సామాజిక వర్గానికి చెందిన గోమాస శ్రీనివాస్ కు బిజెపి పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వడంతో పార్లమెంటు పరిధిలో ఎక్కువ ఓట్లు ఉన్నా నేతకాని మాదిగ కులస్తులు ఒకటై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీని ఓడగొట్టేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు కేంద్రంలో బీజేపీ పార్టీని మళ్లీ అధికారంలోకి వస్తుందని సర్వేలు చెప్పడంతో గుమాస శ్రీనివాస్ కు ఓట్లు వేసి గెలిపిస్తే బాగుంటుందని యువత బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు. ఏదేమైనాప్పటికీ నేతకాని మాదిగ కులస్తుల ఐక్యత పనిచేస్తుందో లేదా కాంగ్రెస్ పార్టీ బలంతో బరిలో ఉన్న గడ్డం వంశీ విజయం సాధించు నో వేచి చూడాల్సిందే

# ఈసీ మార్గదర్శకలపై అవగాహన ఉండాలి

**ఎన్నికల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి..**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**మైక్రో అబ్జర్వర్ల శిక్షణకు ఎన్నికల పరిశీలకులు**
**అమిత్ కటారితో కలిసి హాజరు**




కరీంనగర్, మే 3, (ప్రజాజ్యోతి): ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలపై మైక్రో అబ్జర్వర్లకు పూర్తి అవగాహన ఉండాలని, ఈ మేరకు ఎన్నికల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ లోని జడ్పి సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొనే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రారంభం నుంచి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్ లకు చేరే వరకు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఉదయమే మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అందరూ నడుచుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అత్యుత్తమంగా పని చేయాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే ఉన్నతాధికా రులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు మైక్రో అబ్జర్వర్ల విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, ఎల్డీఎం ఆంజనేయులు, ఈవీఎంస్ నోడల్ అధికారి కిరణ్ ప్రకాష్, మాధవి, పలు అధికారులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.





## మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**బిజెపి నేత రాణి రుద్రమదేవి పై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.**
**కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రేణుక శివకుమార్ గౌడ్**

జమ్మికుంట, మే 3 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర పాలకుల చేతుల్లో పార్లమెంట్ సాక్షిగా గాయాలపాలై, తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడానికి సిద్ధపడిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై బిజెపి నాయకురాలు రాణి రుద్రమదేవి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె పై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రేణుక – శివకుమార్ గౌడ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ట్రావెల్ యజమాని నుండి విలువైన కారు ని తీసుకున్నారని, గ్రైనేట్ కాంట్రాక్టు నుండి నగదు తీసుకున్నారని, ఎన్ టి పి సి నుండి డబ్బులు తీసుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నేత రాణి రుద్రమదేవి ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభాకర్ గౌడ్ ను ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం భావ్యం కాదని వారు మండిపడ్డారు... భవిష్యత్తులో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బిజెపి నేత రాణి రుద్రమపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

**మండల కాంగ్రెస్ నాయకులు**

జమ్మికుంట, మే2( ప్రజా జ్యోతి): తెలంగాణ బిసి సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి నేత రాణి రుద్రమ చేసిన నిరాధార ఆరోపణల పై హుజురాబాద్ పోలీసు స్టేషన్ లో చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరేళ్ల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పిర్యాదు చేశారు..ఈ సందర్భంగా నేరేళ్ళ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ మే1తేదీన రాణిరుద్రమ విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఓ ప్రవేట్ ట్రావెల్స్ అధినేత నుండి కోటిన్నర రూపాయల విలువైన కారును తీసుకున్నాడని, ఎన్.టి.పి.సి. నుండి బూడిద తీసుకవెళ్ళే లారీలను నడిపే కాంట్రాక్టర్ ని బెదిరించి తొలుత రూ. 2 కోట్లు వసూలు చేశాడని, గ్రానైట్ లీజు పేరుతో క్వారీ యజమానులకు లాభం రాకుండా కుటుంబ సభ్యులకు దోచి పెట్టాడని, కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ అమ్ముకున్నాడని అనేక నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా పొన్నం ప్రభాకర్ ప్రతిష్టకు భంగం కలిగించడం వల్ల ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనస్సు నొప్పించే విధంగా మాట్లాడిన రాణి రుద్రమదేవి పై చట్ట పరమైన కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు ఫిర్యాదులో రాసినట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో కిరణ్,తిరుపతి,సందీప్,నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**
**ప్రతి పోలింగ్ అధికారి హ్యాండ్ బుక్ ను రెండు, మూడు సార్లు చదవాలి**
**మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలి**
**మంథని జేఎన్టీయూ కళాశాలలో పోలింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –03: సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ కళాశాలలో మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని పోలింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించేందుకు పిఓ, ఏపీఓ లు, ఓపిఓ లతో పోలింగ్ బృందం ఏర్పాటు చేసామని, పోలింగ్ బృందం, సంబంధిత సెక్టార్ అధికారులతో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేసుకోవాలని, సెక్టార్ అధికారులు పోలింగ్ బృందాలతో సమన్వయంతో పనిచేసి సజావుగా పోలింగ్ జరిగేలా చూడాలని అన్నారు. మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదవాలని కలెక్టర్ సూచించారు. గతంలో అనేకమార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు పాటించాల్సిన విధులపై రూపొందించిన వీడియోలు అందిస్తామని, వాటిని పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత వీడియో రికార్డింగ్ తో మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, మాక్ పోల్ నిర్వహించిన అనంతరం తప్పనిసరిగా సిఆర్సి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ కు సమర్పించాల్సిన నివేదికలను సకాలంలో అందజేయాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే సెక్టార్ అధికారికి సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ వి. హనుమ నాయక్, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 30 రోజులు కష్టపడండి మీ ముంగిట్లోకే విజయం

**నిరాశ నిస్పృహలకు లోను కావద్దు**
**తప్పకుండా పాస్ అవుతారు..**
**మీరు పాస్ అయితే నేను పాస్ అయినట్లే**
**తల్లిదండ్రులు పిల్లలపై నమ్మకం పెట్టుకోవాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఓరియంటేషన్**




కరీంనగర్, మే 3, (ప్రజాజ్యోతి): పదవ తరగతిలో ఫెయిల్ అయ్యామని నిరాశ నిస్పృహలకు లోను కావద్దు.. 30 రోజులు కష్టపడండి.. బాగా ఎఫర్ట్ పెట్టండి.. చదవండి.. రాయండి.. మీరు తప్పకుండా పాస్ అవుతారు.. అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు ధైర్యం చెప్పారు. శుక్రవారం కరీంనగర్ జడ్పీ క్వార్టర్లలోని పంచాయతీ రాజ్ రిసోర్స్ సెంటర్లో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకటి, రెండు సబ్జెక్టులో ఫెయిల్ అయ్యామని ఫీల్ కాకండి.. విద్యార్థులు రాత్రి పగలు 30 రోజులు కష్టపడాలి.. తప్పకుండా విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కష్టపడే తత్వాన్ని నమ్ముకోండి.. బాగా ఎఫర్ట్ పెట్టండి..మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని తెలిపారు. మీరంతా పాస్ అయితే నేను పాస్ అయినట్లే భావిస్తానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ధైర్యము తెలివితేటలు చాలా ఎక్కువగా ఉంటాయని, ఎవరిని తక్కువ అంచనా వేయవద్దని సూచించారు. జిల్లాలో ఫెయిల్ అయిన 421 మంది విద్యార్థులు అందరూ తప్పకుండా పాస్ అవుతారనే విశ్వాసం తనకు ఉన్నదని పేర్కొన్నారు. తాను కూడా చిన్నప్పటి నుంచి కష్టపడి బాగా చదివి ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ఇంజనీరింగ్ చదివే రోజుల్లో తాను ఒక సబ్జెక్టులో ఫెయిల్ అవుతాననే భయం ఉండేదని, బాగా జ్వరం ఉన్న జవాబులు అన్నీ రాశానని, మంచి మార్కులతో పాసయ్యానని గుర్తు చేశారు. సరస్వతి కటాక్షం విద్యార్థులకు ఎల్లప్పుడూ ఉంటుందని, ఎలాంటి భయాందోళన చెందకుండా చదవడం రాయడంపై దృష్టి సారించాలని సూచించారు. దీంతో మంచి ఫలితాలు మనకు వస్తాయని పేర్కొన్నారు. పిల్లలను పక్కవారితో పోల్చి చూడవద్దని, చులకనగా మాత్రం చూడవద్దని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలపై ఒత్తిడి తేవద్దని, వారిపై నమ్మకం పెట్టుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. పదవ తరగతి తెలుగు సబ్జెక్టులో ఎక్కువ మంది ఫెయిల్ అవ్వడం బాధాకరమని తెలిపారు. పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. 3, 4 ఏళ్ల నుంచి ఫెయిల్ అయిన విద్యార్థులు ఎక్కువ మంది పాస్ అవడం ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. 95 మందిలో 72 మంది పాస్ కావడం సంతోషకరమని తెలిపారు. ఇందులో లావణ్య అనే విద్యార్థిని ఆరు సబ్జెక్టులకు ఆరు సబ్జెక్టులు పాస్ కావడం గ్రేట్ అని కితాబు ఇచ్చారు. ప్రధానోపా ధ్యాయులు ఎంతో కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు మధుసూదనాచారి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, డీసీఈబీ సెక్రటరీ స్వదేశ్ కుమార్, హెచ్ఎంలు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అపర అయోధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు

**నగదు 17లక్షల75వేలు**
**మిశ్రమ బంగారం 13గ్రాములు**
**మిశ్రమ వెండి 450గ్రాములు**
**ఆలయ కార్య నిర్వహణ అధికారి సుధాకర్**





జమ్మికుంట, మే3( ప్రజా జ్యోతి): అపర అయోధ్య ఇల్లందకుండా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల రూపంలో సమర్పించిన హుండీల లెక్కింపు కార్యక్రమం శుక్రవారం కరీంనగర్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సుధాకర్ నిర్వహించారు... సీతారామచంద్రస్వామి కళ్యాణం తో మొదలై స్వామివారి చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియగా సుమారు 13 రోజుల లో భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీ లు లెక్కించారు....కానుకలలో భాగంగా నగదు 17లక్షల 75వేల 572 రూపాయలు, మిశ్రమ వెండి 450 గ్రాములు, మిశ్రమ బంగారం13 గ్రాములు స్వామివారి కి మొక్కుల రూపంలో వచ్చాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి సుధాకర్ తెలిపారు...ఈ లెక్కింపు కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు పి సత్యనారాయణ, ఆలయ అర్చకులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ, ఆలయ సిబ్బంది జి రాజయ్య, కే మోహన్, మల్లారెడ్డి, ప్రవీణ్, రమేష్ ,శ్రీ వేములవాడ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, శ్రీరామ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## కేసీఆర్ రోడ్ షో కి భారీగా తరలి వెళ్లిన ముత్తారం బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

ముత్తారం మే, 03 (ప్రజా జ్యోతి) శుక్రవారం రోజు గోదావరిఖనిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో కు ముత్తారం మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మే 13న జరిగే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా గోదావరిఖనిలో రాత్రి 8 గంటలకు జరిగే కేసీఆర్ రోడ్ షో నిర్వహిస్తున్న సందర్భంగా మండల నాయకులు వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు విలేజ్ ప్రెసిడెంట్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు ప్రజలు భారీగా తరలి వెళ్లారు.

కేసీఆర్ రోడ్ షో కి భారీగా తరలి వెళ్లిన
ముత్తారం బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు
ముత్తారం మే, 03 (ప్రజా జ్యోతి) శుక్రవారం రోజు గోదావరిఖనిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో కు ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మే 13న జరిగే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా గోదావరిఖనిలో రాత్రి 8 గంటలకు జరిగే కేసీఆర్ రోడ్ షో నిర్వహిస్తున్న సందర్భంగా మండల నాయకులు వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు విలేజ్ ప్రెసిడెంట్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు ప్రజలు భారీగా తరలి వెళ్లారు.

## అంజన్న హుండీ ఆదాయం 88 లక్షలు



మల్యాల, మే 3 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి భక్తులు భక్తితో చెల్లించిన కానుకలను అధికారుల సమక్షంలో 3 వ తేదీ శుక్రవారం రోజున శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు 12 హుండీలు విప్పి లెక్కించగా 88,03,608 రూ నగదు,41 గ్రాముల మిశ్రమ బంగారం,2 కిలో 510 గ్రాముల మిశ్రమ వెండి,27 విదేశీ కరెన్సీ నోట్లను వచ్చినట్లుగా తెలిపారు. హుండీ లెక్కింపు లో ఉప కమిషనర్ ఎన్ కవిత(వరంగల్),కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్,ఏఈఓ అంజయ్య,సూపరిండెంట్లు శ్రీనివాస్ శర్మ, సునీల్, ఎఎస్సై శ్రీనివాస్,ఆలయ సిబ్బంది,శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు హోంగార్డ్స్ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

# కరెప్షన్స్ పోవాలంటే కామన్ మ్యాన్ మారాలి

**ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మహమ్మద్ అంకూస్**



జమ్మికుంట,మే3 (ప్రజా జ్యోతి ): నేటి సమాజం లో పరిస్థితి మనం మారద్దు కానీ మార్పు రావాలి, అవినీతి లేని సమాజం కావాలి, ప్రభుత్వాల ద్వారా ఉచితాలు రావాలి, మనం ఏం పని చేయొద్దు, మన ఇంటి వద్దకే అన్ని రావాలి, కానీ ఓటు వేసేటప్పుడు ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికే మా ఓటు అనే విధంగా సమాజం దిగజారిపోతోంది.. డబ్బులు తీసుకొని ఓటు వేసినప్పుడు ఓటరు కోరుకునే అవినీతి రహిత సమాజం ఎలా ఏర్పడుతుంది. ఎవరో రావాలి ఏదో చేయాలి అంటే ఏది రాదు ఈ దేశ పౌరుడిగా మన బాధ్యత ఏంటి అనేది ప్రతి ఒక్కరు గుర్తించినప్పుడు దేశంలో జరుగుతున్న అవినీతిని అక్రమాలను ప్రశ్నించే అధికారం మనకు ఉంటుంది. నేటి రాజకీయాలు చూస్తే సామాన్యుడు రాజకీయం చేసే పరిస్థితి లేకుండా పోయింది. మీటింగులు పెట్టాలన్న డబ్బే, కటౌట్లు కట్టాలన్న డబ్బే, ప్రచారం చేయాలన్న డబ్బే, పది మందిని పోగు చేసి పోటీ చేసే వ్యక్తి తను చేసే పనుల గురించి చెప్పాలన్న డబ్బు ఇచ్చి పిలిపించుకొని మరి చెప్పాల్సిన దుస్థితి తయారయింది. ప్రతి అడుగులో డబ్బు లేనిది రాజకీయాలు చేసే పరిస్థితి లేదు, ఎమ్మెల్యేగా పోటీ చేస్తే 100 కోట్లు, ఎంపీగా పోటీ చేస్తే 500 కోట్లు ఖర్చు చేసే స్థితికి రాజకీయాలు చేరుకున్నాయి, మరి అన్ని డబ్బులు పెట్టి ఖర్చు చేసి గెలిచినటువంటి వ్యక్తి తాను ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజలకు ఎలా పని చేయగలుగుతాడు అనే విషయాన్ని సామాన్యుడు గమనించినట్లయితే భవిష్యత్ లో ఆ నాయకుడిని ప్రశ్నించే హక్కును కోల్పోయినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది.ప్రజలు అవినీతి రహిత సమాజం నిర్మించాలంటే, ఆర్థిక సమానత్వం కలిగిన సమాజం ఏర్పడాలంటే, ముందుగా మారాల్సింది మనమే కామన్ మ్యాన్ మారంద్దే కరప్షన్ పోదు అనే విషయాన్ని గమనించాలని తెలిపారు.. సాదారణ పౌరుడు ముందుగా ఓటుకు నోటు తీసుకోకుండా భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నట్లయితే ప్రశ్నించే హక్కు అతనికి ఉన్నట్టుగా భావించి, నేటి సమాజంలో ఒక్కరంటే ఒక్కరు కూడా ఓటుకు నోటు తీసుకోకుండా వేయలేనటువంటి పరిస్థితి దారితీస్తోంది, విద్యావంతులు, ఉద్యోగులు, కోటీశ్వరులు ఓటుకు ఎంత డబ్బులు ఇస్తారు అని అడిగే అటువంటి పరిస్థితి నేటి సమాజంలో తయారయింది. మరికొన్ని విచిత్రాలు చూసినట్లయితే కొన్ని ఎలక్షన్లలో మాకు ఓటుకు డబ్బులు ఇయ్యాలి అని రోడ్డు ఎక్కి ధర్నాలు చేసినటువంటి పరిస్థితి ఏర్పడ్డది.ఈ దుస్థితిని చూసి సమాజంలో ఉన్నటువంటి విజ్ఞానవంతులు తలదించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది... కాబట్టి ప్రజలారా, మేధావులారా, విద్యావంతులారా, ఉద్యోగులారా మన వంతుగా సమాజాన్ని చైతన్యం చేసి ఈ ఓటుకు నోటు అనేటువంటి దానిని సమాజం నుంచి తరిమి వేసినట్లయితే అవినీతి రహిత సమాజం ఏర్పడుతదనే విషయాన్ని గమనించాలి. అందుకే కరప్షన్ పోవాలంటే కామన్ మ్యాన్ మారాలి.

# పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతా

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్.**

ఇల్లంతకుంట మే 3 (ప్రజా జ్యోతి )మాయమాటలు మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రజలను మోసం చేసిందని ఇప్పుడు బీజేపీ దేవుడి పేరు చెప్పి గారడీ మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధి సాధించిందని ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటేస్తే కొట్లాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లేస్తే విధ్వంసం చేస్తారని అన్నారు. ప్రజలకు అభివృద్ధి కావాలో విధ్వంసం కావాలో తేల్చుకోవాలని అన్నారు. పదేళ్ళ పాలనలో బీజేపీ చేసిన అభివృద్ధి చెప్పుకోలేకనే దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఐదేళ్లలో బుడ్డ పైసా అభివృద్ధి చేయలేదని అన్నారు.మతరాజకీయాలు చేస్తూ బండి సంజయ్ రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలన్నారు.ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిందని 2లక్షల రైతురుణమాఫీ, కళ్యాణలక్ష్మీ లక్షతో పాటు తులం బంగారం, మహిళలకు2500, ఉచిత సిలిండర్, రైతు భరోసా 15000, రైతు కూలీలకు 12000, పెన్షన్ 4000, వంటి హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. యాసంగి పంటకు 500ల భోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం నోరుమెదపడం లేదని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయమని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి నన్ను ఎంపీగా గెలిపించాలని అన్నారు.

**కాంగ్రెస్ వచ్చింది కరువు మొదలైంది.**

**మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రాజెక్టులు ఎండి కరువు వచ్చిందని, పదేళ్ల కేసీఆర్ పాలనలో పచ్చటి పంటలు కనిపిస్తే కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా ఎండిన పొలాలు, నెర్రెలు బారిన ప్రాజెక్టులు కనిపిస్తున్నాయి. ఆరు గ్యారెంటీలు అనే అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..



స్థానిక ఎమ్మెల్యే ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఉన్నారని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ చేసిందేమీ లేదని...ఐదేళ్లలో ఇల్లంతకుంట ముఖం కూడా బండి సంజయ్ చూడలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్ల కోసం వస్తున్నారని అన్నారు. దేవుడి పేరుతో బండి సంజయ్ ఓట్లు అడుగుతున్నాడని....బండి సంజయ్ కి ఓట్లు వేసి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు తిరుపతి రెడ్డి, అనంతరెడ్డి,ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ వేణురావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, గడ్డం నాగరాజు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రఘు,బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నాయకురాలు రాణి రుద్రమపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

హుజూరాబాద్ /ప్రజాజ్యోతి : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్పై నిరాధారమైన ఆరోపణలు చేసిన బీజేపీ నాయకురాలు రాణి రుద్రమపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం చెల్పూర్ గ్రామ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ...ఓ ట్రావెల్స్ అధినేత నుండి కోటిన్నర రూపాయల విలువైన కారును తీసుకున్నారని, ఎన్.టి.పి.సి నుండి బూడిద తీసుకవెళ్ళే లారీలను ఆపి కాంట్రాక్టర్ను బెదిరించి రూ. 2 కోట్లు వసూలు చేశారని, గ్రానైట్ లీజు పేరుతో క్వారీ యజమానులకు లాభం రాకుండా కుటుంబ సభ్యులకు దోచి పెట్టారని, కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ అమ్ముకున్నారని నిరాధార ఆరోపణలతో పొన్నం ప్రభాకర్ ప్రతిష్ఠకు భంగం కలిగించడం, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల మనసు నొప్పించే విధంగా మాట్లాడిన రాణి రుద్రమను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు మహేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాజిపేట శ్రీనివాస్, కొల్లూరి కిరణ్, తిరుపతి, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరి ఆశీర్వాదం వంశీ కృష్ణపై ఉండాలి

**దుద్దిళ్ల శ్రీను బాబు**

ధని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : పెద్దపల్లి ఎంపి అభ్యర్థి వంశీ కృష్ణను ప్రజలందరు ఆశీర్వదించి పార్లమెంటు ఎన్నికల్లో బారి మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు ప్రజలను కోరారు. మంథని పట్టణంలోని బోయినిపేటలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుద్దిళ్ల శీనుబాబు ఆధ్వర్యంలో గడ్డం సరోజన వివేక్, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు గారు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు గారి ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత గా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న పాంచ్ న్యాయ్ పేదవారందరికీ అందుతాయన్నారు. ప్రజలందరి అందరి ఆశీర్వాదం వంశీ కృష్ణ పై ఉండాలన్నారు. ప్రతి ఒక్క పేద వారికీ సంక్షేమ పథకాలు అందె విధంగా కృషి చేస్తామన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో గడ్డం వంశీ కృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గడ్డం సరోజన వివేక్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆసిస్సులతోనే వంశీ కృష్ణ మీ అందరి ముందుకు వచ్చాడని, ఈ ప్రాంతానికి శ్రీపాద రావు, కాకా చేసిన సేవలు మరువలేనివన్నారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి వంశీ కృష్ణను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్ కు పంపుదాం

**పార్టీలకతీతంగా జీవన్ రెడ్డికి మద్దతిద్దాం**
**మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్**



రాయికల్ మే 03 (ప్రజాజ్యోతి) నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజ సమస్యలను పరిష్కరించే ప్రశ్నించే గొంతుక నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని పార్లమెంటుకు పంపుదామని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం,పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ స్థానికుడైన జీవన్ రెడ్డిని పార్టీలకతీతంగా గెలిపించుకొని నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి పునాది వేద్దామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గెలిస్తే పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామిక,విద్య,వైద్య, రాజకీయ రంగం వంటి వాటిపై సంపూర్ణ అవగాహన ఉన్న జీవన్ రెడ్డి ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకు కావాలని అలాంటి వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిజాంబాద్ ఎంపీ గా జీవన్ రెడ్డి గెలిస్తే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా మనం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభాముఖంగా మనకు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు,మ్యాకల రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహిపాల్, నాయకులు పొన్నం శ్రీకాంత్,బత్తిని శ్రీకాంత్, ఉత్కం సాయ గౌడ్, పొన్నం మహేష్, లింగం గౌడ్, బాపురపు రాజీవ్,కాషవేణి రాజేష్, గుజ్జుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి**
**ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో పండ్లు పంపిణీ**



రాయికల్ మే 03 (ప్రజా జ్యోతి ) ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభంగా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పత్రికలను,పత్రికలలో సైనికులుగా పనిచేస్తున్న పాత్రికేయుల హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ అన్నారు.ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వం వైద్యశాలలో గర్భిణీలకు,బాలింతలకు, అలాగే వైద్యం పొందుతున్న వ్యక్తులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల సమస్యలను, ప్రభుత్వాల,అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం తన కలంతో అక్షరాన్ని ఎక్కుపెట్టి, నిరంతరం శ్రమిస్తున్న పత్రిక విలేకరుల ఐక్యతకు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు.పత్రికా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు సముచిత స్థానం కల్పించి ఐక్యరాజ్యసమితి ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, పాత్రికేయుల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించే ఎంతటి వారైనా చట్టపరంగా శిక్షార్హులేనని వారు పేర్కొన్నారు. అవినీతి మూలాలను అంతమొందించే విధంగా నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయులు ముందుండాలని సూచించారు. సమాజం సన్మార్గంలో నడవాలన్న, ప్రభుత్వాల పెత్తనాలు ప్రజలపై తగ్గాలన్న, సమాజంలో అవినీతి అసమానతలు తొలగాలన్న పత్రికకు పాత్రికేయులకు స్వేచ్ఛ కల్పించాల్సిన ఆవశ్యకత అధికార యంత్రాంగంపై ఉన్నదని వారన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న పాత్రికేయ కుటుంబాలను సైతం ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,నాగిరెడ్డి రఘుపతి,సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్,కార్య వర్గ సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్,చెలిమెల మల్లేశం,వైద్యులు అందే ఉదయ్ కుమార్,సతీష్,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్,మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్ష మేళా



జమ్మికుంట, మే3( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఉత్తమ పత్తి యాజమాన్య పథకం నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్ష మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ పియు మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ మానవులకు రక్త పరీక్ష ఏ విధంగా చేసి వారి ఆరోగ్యం చూస్తామో అదే విధంగా నేల తల్లికి మట్టి పరీక్ష చేసి నేల సారవంతం చూడడం అంతే అవసరం అని అన్నారు..దీని కోసం రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల ఆరోగ్య స్థితి ఎలా ఉందో తెలుసుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా నేలలో ఉన్న నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాలు ఆధారంగా సూచించిన మోతాదులో సూచించిన పద్ధతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని తెలిపారు.. భూసార పరీక్ష లో వచ్చిన ఫలితాలలో ముఖ్యంగా భాస్వరం అనేది నేలలో మధ్యస్థ స్థాయి కంటే ఎక్కువగా ఉందాని దీని వల్ల రానున్న రోజులలో పోషకాల లోపాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.. కాబట్టి రైతులు భాస్వరం సంబంధించిన ఎరువులు అయినా కంప్లెక్స్ ఎరువులను తగ్గించి వాడుకోవాలని తెలిపారు... అదే విధంగా నేలలో నిక్షిప్తమై ఉన్న భాస్వరం నిల్వలను మొక్కకు అందుబాటులోకి తీసుకు రావడానికి భాస్వరం కరిగించే బాక్టీరియ పియస్బి వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీతంపేట గ్రామ రైతులు సుమారు 40మంది పాల్గొని భూసార పరీక్షలు చేయించుకొని వెంటనే ఫలితాలు చూశారు.10 రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది రావుల రాకేష్, కంచం అనిల్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధి జరగాలంటే బోయినపల్లి వినోద్ కుమార్ గెలవాలి

**ట్రాస్మా మాజీ రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రావు**
**మాజీ ఎమ్మెల్సీ నారాయణదాసు లక్ష్మణ్ రావు**




జమ్మికుంట, మే3( ప్రజా జ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలిపే లక్ష్యంగా ట్రాస్మా మాజీ రాష్ట్ర అధ్యక్షులు శేఖర్రావు హుజురాబాద్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల హామీలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిందని ఇప్పుడు వాటి గురించి మర్చిపోయారని అన్నారు.. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అంటే నమ్మి ఓటేస్తే కనీసం రైతు బంధు నగదు కూడా ఇవ్వలేదని, ఎకరాకు రూ.15వేలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్, మహిళలకు రూ.2500, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం, నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తామని చెప్పి ఇప్పటికీ 100 రోజులు అయిన నెరవేర్చలేదని విమర్శించారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి తప్పు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమి లేదని గుర్తు చేశారు బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో బిజిగిరి షరీఫ్ రైల్వే బ్రిడ్జి, కరీంనగర్ టు వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ ప్లానింగ్, కరీంనగర్ స్మార్ట్ సిటీ లాంటి అభివృద్ధి లో తన పాత్ర ఉందని అన్నారు.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన కరీంనగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలిపించినట్లయితే కరీంనగర్ మరింత అభివృద్ధి చెందుతుందని మరెవరిని గెలిపించిన అభివృద్ధి ఐదేళ్ల వెనుకకు వెళుతుందని తెలిపారు.. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణదాసు లక్ష్మణ్ రావు,బీఆర్ఎస్ నాయకులు రహమాన్ ఖాన్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీగా గడ్డం వంశీని గెలిపిస్తే అభివృద్ధికి తిరుగు ఉండదు

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బొడ్డుపల్లి సాయి

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 3 పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపిస్తే అభివృద్ధికి మారుపేరుగా పార్లమెంటు పరిధిలో పేరు మారుమొగుతుందని కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డుపల్లి సాయి అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తన స్వగ్రామమైన మీర్జంపేట్ గ్రామంలో ఆరు గ్యారెంటీ ల పోస్టర్లతో శుక్రవారం రోజున ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రచారం ఇంటింటి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



మల్యాల, మే 3 (ప్రజా జ్యోతి)మల్యాల మండలం మ్యాడంపెల్లి గ్రామ శివారులోని హీరా క్వారీ నందు ఫార్మాటిక్ కంప్రెషర్ ట్రాక్టర్ ఏపీ 05 బిసి 3421 బండలకు రంధ్రాలు వేయటం గూర్చి ఉపేందర్ కాంట్రాక్ట్ తీసుకున్నాడు.మే 3 వ తేదీ రోజున ఉదయం 6.30 గంటలకు క్వారీ నందు బండలకు రంధ్రాలు వేయుట గూర్చి రాడ్ సాన పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కంప్రెషర్ యొక్క చక్రం విరిగి అందులో ఒక ముక్క ఉపేందర్ చాతికి తగిలి తీవ్ర రక్త గాయం కాక వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడని ఉపేందర్ భార్య శైలజ ఫిర్యాదు మేరకు ఎస్సై అబ్దుల్ రహీం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఆలకుంట ఉపేందర్ (30),కొండగడప గ్రామం,మోత్కూరు మండలం,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రస్తుతం కొండగట్టు లో కుటుంబంతో నివసిస్తున్నాడు.

# కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించా

**కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం.**
**శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు**



ముత్తారం మే ,03 (ప్రజా జ్యోతి) శుక్రవారం మండలంలోని పోతారం గ్రామ శివారులో జరుగుతున్నా ఉపాది హమి పనులు నిర్వయిస్తున్నా కూలిలతో సమావేశం నిర్వయించినా అనంతరం మడల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో మండల స్థాయి బూత్ లెవల్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ కమిటీల్లో వారికి స్థానం ఉంటుందని అన్నారు. పాత కొత్త కలయికతో అందరికి సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు కష్టపడ్డ వారిని గుండెల్లో పెట్టుకుంటానని ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటామని ప్రజా ప్రభుత్వంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉండే బాధ్యత మపై ఉందని అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలు కార్యకర్తల కోసం కష్టపడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో మీకు అండగా నిలిచే బాధ్యత నాపై ఉందని అన్నారు. ప్రేమ అభిమానంతో వివిధ పార్టీల నుండి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు అబద్దాల కోరు అని టికెట్ అందరికి ఇస్తానని మోసంచేశారన్నారు అహంకారం పోయే రోజులు దగ్గర పడ్డాయన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులవి బాండ్ పేపర్ లు రాసి ఇచ్చే సంస్కృతి ఉందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ సెక్యూలర్ పార్టీ అని గడ్డం వంశీ గెలుపు కోసం ప్రతి ఒక్కరం కష్టపడాలని రైతు నాయకుడు కోసం అందరం కష్టపడి బంపర్ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నీచ రాజకీయాలు గతంలో బీఆర్ఎస్కు ఓటేస్తే చెత్త బుట్టలో వేసినట్లే అని అన్నారు. రాబోయే పది రోజులు కష్టపడి గడ్డం వంశీ గెలుపు కోసం కృషి చేద్దామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే విద్యా, వైద్యం సాగునీరు, త్రాగునీరు 20 సంవత్సరాల పాటు కరెంటు, రోడ్లు, బస్ సౌకర్యం కల్పించిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల్ నాయకులు కోలా విజయ్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమార స్వామి మండల యూత్ అధ్యక్షుడు బియ్యాని శివకుమార్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ కాంగ్రెస్ మహిళా పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ అడవి శ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి బాలాజీ మాజీ సర్పంచ్ మెడగోని సతీష్, పాల్గొన్నారు.

# దిగు అంటే తొక్కుతం



మొదటిపేజీ తరువాయి..

పునర్విభజన చట్టం బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వేకోచ్లకు రంగారెడ్డి ఐటీడీఆర్ ఇవ్వాలని గిరిజన యూనివర్శిటీ ఇవ్వాలని ఉన్న అంశాలను ఆయన నీరు మన హక్కులు, సాగునీటి ప్రాజెక్టులు కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల పథకాలను జాతీయ ప్రాజెక్టులుగా చేయాలనే సోయి లేదన్నారు. తెలంగాణకు నిధులు ఇవ్వకుండా అవమానించిన ప్రధాని మోదీ అవమానించారని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ హక్కులను పట్టించుకోలేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిల్లా రంగాలను బండకేసి కొట్టారన్నారు. బీఆర్ఎస్ అంటేనే బిల్లా రంగా సమితి అని ఎద్దేవా చేశారు. డిసెంబర్ లో జరిగిన సెమీ ఫైనల్స్ లో బిల్లా రంగాను ఓడించాం అని, ఫైనల్స్ లో మోదీ, అమిత్ షాను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ను బొంద పెట్టామని, బీజేపీ ఢీ కొట్టాలన్నారు. తెలంగాణకు రావాల్సిన హక్కులు, నిధులు ఇవ్వకుండా ప్రధాని మోదీ అవమానించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను మోదీ అవమానించారని, తల్లిని చంపి బిడ్డను బతికించారంటు పార్లమెంట్ సాక్షిగా మోదీ మాట్లాడారన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను అవమానించిన మోదీకి రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు ఉందా అని సూచించారు. కోనసీమ నుంచి చిత్రసీమ వరకు అన్నీ ట్విట్టర్లోనే ట్విట్టర్ టిల్లు మాట్లాడతడని, రిజర్వేషన్ల రద్దుకు మోదీ ప్రయత్నిస్తుంటే కేటీఆర్ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. 2022 ఫిబ్రవరిలో రాజ్యాంగాన్ని మార్చాలని కేసీఆర్ మాట్లాడారని, 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని,రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ అంటోందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటుంటే చూస్తు ఊర్కుకుందామా అని అన్నారు. బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. కారు కార్ఖానాకు పోయిందని, జుమ్మేరాత్ బజార్ లో అమ్మాల్సిందే అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర చూస్తుంటే తిక్కలోడు తిరునాళ్ళకు పోయినట్లుందన్నారు. బీజేపీకి 400 సీట్లు వస్తాయని పరోక్షంగా కేసీఆర్ చెపుతున్నడని, బీఆర్ఎస్ ఇంటి మీద వాలిన కాకి కాంగ్రెస్ ఇంటి మీద వాలితే కాల్చిపారేస్తాం అన్నారు. కారు గుర్తు వాన్ని మా గల్లీలో కూడా అడుగుపెట్టనివ్వం అన్నారు. ఎన్నికల తర్వాత బీజేపీతో కలిసి పోవాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారన్నారు. ఒకటో రెండో గెలిస్తే మోదీకి అమ్మేయాలని కేసీఆర్ భావిస్తున్నారని తెలిపారు. రైతు నల్లచట్టాలతో పాటు బీజేపీ తీసుకువచ్చిన బిల్లులకు కేసీఆర్ మద్దతు ఇచ్చారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకొని ప్రచారం చేస్తున్నారని, కరీంనగర్ అభ్యర్థి వినోద్ రావు ప్రచారం చేయకుండా ఎందుకు ఇంట్లో పడుకున్నాడన్నారు. బిడ్డ బెయిల్ కోసం



తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ సుల్తాన్ ల దగ్గర తాకట్టు పెడుతున్నాడన్నారు. తెలంగాణ నిధుల కోసం కేసీఆర్ ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదని గుర్తు చేశారు. పదేళ్లు అన్యాయం చేసిన మోదీకి వ్యతిరేకంగా ఎందుకు కార్యక్రమాలు తీసుకోవడం లేదన్నారు. 40 కోట్ల ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. మోదీ, కేసీఆర్ సిలిండర్ ను 1200 రూపాయలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 500 వందలు చేసింది నిజం కాదా అన్నారు. 60 లక్షల కుటుంబాలకు రెండు వందల యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని, 22వేల కోట్లతో నాలుగు లక్షల యాభై వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామఅన్నారు. మూడు నెలల్లో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగుల కళ్లలో ఆనందం చూడలేదా అన్నారు. మా ప్రభుత్వాన్ని దించాలని మోదీ, కేడీ కుట్రలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి పట్టిన పీడను వదిలించామన్నారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లకు పట్టిన పీడ వదిలించాలన్నారు. సిరిసిల్ల చేనేత కార్మికులకు కేటీఆర్ 275 కోట్లు ఉద్దెర పెట్టి పోయాడని, నేతన్నలను ఆదుకోవడానికి తక్షణమే 50 కోట్లు విడుదల చేశామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి మిడ్ మానేరు ముంపు బాధితులను కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. గాలికి వచ్చి గాలికి పోతారని అనుకుంటున్నారేమో, కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడి ప్రభుత్వాన్ని తెచ్చారన్నారు. పేదలను ఆదుకునేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విద్యావంతుడని, పార్లమెంట్ లో ఉండాలని సూచించారు. తెలంగాణకు అరగుండు, గుండు కలిసి గాడిద గుడ్డు తెచ్చారన్నారు. తెలంగాణకు బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యంకవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.